# సౌర విద్యుత్తుతో రైతులకు మేలు

## ఇదే ప్రథమం



సోలార్ విద్యుత్తు యూనిట్‌ను పరిశీలిస్తున్న శివాజీ, చిత్రంలో శ్రీనివాసరావు, తిరుమలరావు

**చాట్రాయి, న్యూస్‌టుడే:** సోలార్ విద్యుత్తు యూనిట్ల ఏర్పాటుకు రైతులకు 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు నెడ్‌కాప్ ఫీల్డ్ అధికారి కె.శివాజీ తెలిపారు. చాట్రాయిలో కాపా శ్రీనివాసరావు బత్తాయితోటలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు యూనిట్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. డీసీ కరెంటును ఏసీ గామార్చి నీటిని తోడేందుకు వినియోగించడం దేశంలో ఇదే తొలిసారని, చాట్రాయి, కొత్తనిపాడు గ్రామాల్లో సన్‌బ్రైట్ పరిచయం చేసినట్లు చెప్పారు. రైతులకు సాంకేతిక విధానంపై అవగాహనతో సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. తహసీల్దారు తిరుమలరావు రాయితీ వివరాలపై ప్రశ్నించగా వార్షిక బడ్జెట్‌కు కేటాయించే నిధులతో పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో చాట్రాయి, కొత్తనిపాడు యూనిట్లుకు రాయితీ మంజూరు పరిశీలనకు వచ్చినట్లు శివాజీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాయితీలను ప్రకటిస్తే కొంత మేరకు రైతులకు చేరువవుతుందని తెలిపారు. సన్‌బ్రైట్ ప్రతినిధి ప్రసాద్ మాట్లాడుతూ 25 సంవత్సరాలు పని చేసే మోటారుకు అయిదేళ్ల సేవలను ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. 24 సెంటీగ్రేడ్ల పగటి ఉష్ణోగ్రతలో 250 అడుగుల లోతు నుంచి నీటిని తోడుతుందని తెలిపారు. పదిగంటల సమయం నీరు నిరంతరాయంగా రావడం వలన మెట్ట ప్రాంతంలో సాగుకు అనువుగా ఉంటుందని రైతు శ్రీనివాసరావు తెలిపారు.